19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07 జూన్ 2025 పేజీలు : 8

## బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

◆బక్రీద్ పండుగ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, నేడు జరగబోయే బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో ,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం 2లో

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం

◆రెవెన్యూ సమస్యలపై న్యాయ సలహాలు అందిస్తా

◆అప్పులతో ఏర్పడ్డ ప్రభుత్వం.. అయినా అభివృద్ధి ఆగలే


◆9 ఏండ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూపు

◆ఆర్భాటాలు లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులు

◆సంక్షేమాన్ని కాంక్షించేదే..కాంగ్రెస్ ప్రభుత్వం

◆భూభారతి చట్టం రైతులకు వరం

◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 6 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణి భూ సమస్యలకు మూలం అయితే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం రూపొందించిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి అభిప్రాయా లను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు. గత ప్రభుత్వం 2017 డిసెంబరులో రెవెన్యూ అధికారుల ఇష్టానుసారంగా ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళన చేసి రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు.నూతన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు.ఇరు వర్గాల మధ్య వివాదాలకు తోడు, ఒకే సర్వేనెంబర్ ఉండి పట్టా, ప్రభుత్వ భూమిగా మారితే, సాగు భూములు రైతులకు పట్టా కాకపోవడం వంటి రైతుల భూ సమస్యల ఫిర్యాదును తాహసిల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, కలెక్టర్, రెవెన్యూ ట్రిబ్యునల్ ఇలా దశలవారీగా సమస్యలకు నూతన భూభారతి చట్టం పరిష్కార మార్గం చూపుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అండగా ఉండి న్యాయవాదిగా తాను న్యాయ సలహాలు అందిస్తానని హామీ ఇచ్చారు.12 సంవత్సరాల పైబడి నిరంతరం సాగులో ఉన్న రైతులకు పట్టా చేసుకునే అవకాశం గత ధరణిలో లేని నూతన చట్టం (సిపిసి) కల్పించిందని అన్నారు.గతంలో రేషన్ కార్డు కలగా మిగిలిందని, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన 9 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హతకు అనుగుణంగా,రాజకీయాలకు అతీతంగా, ఆర్భాటాలు లేకుండా రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు వెంట సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు 600 స్క్వేర్ ఫీట్స్ లోపు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని అన్నారు.ఉద్యోగ కల్పనతో పాటు యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాజీవ్ యువ వికాస్ పథకంలో మొదట విడతగా 50 వేలు,లక్ష రూపాయల లోన్ల లబ్ధిదారులకు ఎంపిక చేసి పథకం అమలు చేస్తుందన్నారు. అప్పుల వారసత్వంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మాత్రం కొనసాగిస్తుందని ఉచిత రవాణా,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 లకే వంట గ్యాస్, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందన్నారు.దేశంలో ఎక్కడ లేని 2లో

## రైతులు ఎవరు ఆందోళన పడవద్దు

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** నామాపూర్ గ్రామ రైతులు ఎవరు ఆందోళన పడవద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండలం నామపూర్ గ్రామంలోనీ జంగం కుంట చెరువును ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెగడపల్లి మండలం నామపూర్ గ్రామంలోనీ జంగం కుంట చెరువున రైతులు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, దీని కింద సుమారు 2 వందల ఎకరాల భూమి సాగు చేయడం జరుగుతుందని,గత రెండు రోజులుగా మెగా కంపెనీ వారు తెలిసో,తెలియకనో చెరువులో ఉన్న నీటిని ఖాళీ చేయించడం జరుగుతుందని,ఇట్టి విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మెగా కంపెనీ అధికారులతో మాట్లాడి ఎలాగైనా చెరువును కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో లింగ్ 2 కింద వెల్గటూర్ మండలంలో ,పెగడపెల్లి మండలంలో లక్షల రూపాయలు విలువ చేసే భూములను కేవలం 7 నుండి 8 లక్షలు ఇచ్చి తీసుకోవడం జరిగిందని,కానీ చొప్పదండి నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ వాల్యూ పెంచి జీవో తీసుకువచ్చి ఎకరాకు 23 లక్షలు ఇచ్చి భూములను తీసుకోవడం జరిగిందని, మరి మన ప్రాంతంలో రాజ్యం ఏలిన గత ప్రభుత్వ పాలకులు ఎందుకు రిజిస్ట్రేషన్ వాల్యూ పెంచి అక్కడ ఇచ్చిన విధంగా డబ్బులు ఇక్కడి రైతాంగానికి ఇప్పించలేకపోయారని, ప్రస్తుతం ఇట్టి చెరువుమీద 2లో

## ప్రతి దరఖాస్తు... పరిష్కారానికి కృషి...

◆రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 6 :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలం వీరాపూర్,ధావన్ పెల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.రైతులు,ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చే శారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్ప టికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు.రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం,ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ,పార్ట– బిలో చేర్చిన భూముల సమస్యలు,భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తారు అన్నారు. భూభారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం అధికారుల క్షేత్రస్థాయి లో విచారణ 2లో

## ప్రోటోకాల్ పాటించని నాయకులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 06 :** ప్రభుత్వం చేపట్టినటువంటి భూ భారతి రెవెన్యూ సదస్సులు, దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థలోని ఎనిమిదవ డివిజన్ లో అల్గునూరు లో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకి టిఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఫోటోకల్ పాటించకుండా ఏలాంటి హోదా లేకుండా అధికారులతో పాటు వేదికను పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## రైతులు ఎవరు ఆందోళన పడవద్దు

**మొదటి పేజీ తరువాయి...**ఆధారపడి సాగు చేసుకునే రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, మెగా కంపెనీ వారు కూడా చెరువును తిరిగి నీటితో నింపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,రైతులు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం

**మొదటి పేజీ తరువాయి...**విధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్, రైతు భరోసా,రైతుకు రుణమాఫీ అందించి రైతులను ఆదుకుంటుందన్నారు.సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కనీసం వరికి 2500 మద్దతు ధర కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్, షాకీర్,పొన్నం శ్రీకాంత్,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్,కొత్త పెల్లి గోపాల్,రవీందర్,జగదీష్,బాపురపు రాజీవ్,అశోక్,రాజేష్, సంతోష్,నరసింహారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తు... పరిష్కారానికి కృషి...



**మొదటి పేజీ తరువాయి...**జరిపి,నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు.వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీక రిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్,శ్రీనివాస్,తహసిల్దార్ నాగార్జున, ఆర్ ఐ పద్మయ్య సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమంలో 32 వసంతాలు

**జబ్బార్ ఖాన్**
**చురకలు ప్రతినిధి,కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా :**

తొలి అడుగు ఎప్పుడూ ఒక్కటే...ఆ అడుగులు నలుగురికోసం సాగితే మరో నలుగురు తోడు వస్తారు. సమాజం నాకేమిచ్చిందని కాకుండా సమాజానికి నేనేం చేయగలను అని ఆలోచిస్తే ఎన్నో దారులు తెరుచు కుంటాయి. అలాంటి ఆలోచనతో పురుడు పోసుకున్న సామాజిక సాంస్కృతిక యువ చైతన్య వేదిక 'వసుంధర విజ్ఞాన వికాస మండలి.'నిత్య చైతన్య స్రవంతి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం. అనేక రాజకీయ, కార్మిక, సామాజిక ఉద్యమాలకు పుట్టినిల్లు. ఆ ఉద్యమాలకు సమాంతరంగా సమాజహితమే పరమావధిగా 1993లో ఆవిర్భవించిన సామా జిక సంస్థ వసుంధర విజ్ఞాన వికాస మండలి. పారిశ్రామికప్రాంతం లో భాగమైన యైటింక్లయిన్ పిడి కెడు మందితో ప్రారంభమై పుట్టేడు కార్యక్రమాలు నిర్వహిస్తూ 32వ వార్షికోత్సవ ఉత్సవాలను జరుపు కుంటున్నది. ఈ నెల 10 హైదరాబాద్ రవింద్రభారతిలో ఈ వేడుకలు జరగనున్నాయి.నల్లబంగారాన్ని పండిస్తున్న భూగర్భ బొగ్గుగనులు, ఉపాధిభాటలో తరిస్తున్న వందలాది మంది కార్మికులు, విద్యాజ్ఞానాన్ని పంచేందుకు గల్లిగల్లీన వెలసిన ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ పేరుతో పుట్టుకొచ్చిన విద్యార్థి సంఘాలతో సందడిగా ఉండే కాలం 1993. అటువంటి కార్యక్షేత్రంలో అన్ని వర్గాల వారి సేవలో తరించాలనే దృఢసంకల్పంతోచ విద్యార్థులను సాహిత్యం, సాంస్కృతిక రంగాల పట్ల అవగాహన కల్పించాలనే సంకల్పంతో నాడు పదవతరగతి చదువుతున్న మధుధర్మారెడ్డి (మధుకర్ వైద్యుల) ఆలోచనలతో 1993లో యైటింక్లయిన్ కాలనీ కేంద్రంగా మధుకర్ స్థాపించారు.




**మొగ్గతొడిగింది వసుంధర సంస్థ. ఒక్కటిగా చేరి ఉప్పెనగా సాగి...**

సమాజసేవ, సాంస్కృతికత్రోవ, సాహితి నావ అనే మూడు అంశాలే లక్ష్యాలుగా, స్నేహం, ప్రేమ, సేవ ఆయుధాలుగా సంస్థకు రూపకల్పన చేశారు మధు. అయితే అవసరమైన సమయంలో ఆ ఆలోచనలకు భిన్నంగా కూడా సంస్థ స్పందించిన సందర్భ ముంది. సామాజిక సేవ, సాహితి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సంకల్పంతో ఆవిర్భవించినప్పటికీ వారు స్పృశించని అంశమంటూ లేదంటే అతిశయోక్తికాదు. పర్యావరణం, విద్యార్థి సమస్యలు, సామాజిక సమస్యలు, కార్మిక సమస్యలు, తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఇట్ల ఒక్కటని అన్నిట్లోనూ తన ముద్ర కనిపిస్తుంది. సంస్థ ప్రారంభించిందే తడవుగా కాలనీలోని నిరాక్షరాస్యులకు చదువు చెప్పే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆరు నెలల పాటు శ్రమించి సుమారు 300 మందికి అక్షరజ్ఞానం అందించారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూనే సాంస్కృతిక, స్వచ్ఛంద కార్యక్రమాలపై సంస్థ దృష్టి సారిం చింది. సంస్థ ప్రారంభించిన తర్వాత తొలి ప్రయత్నంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, జనరల్ నాలెడ్జీ రంగాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించింది. ప్రతి సంవత్సరం విద్యార్థులకు వరసగా క్రీడా పోటీలు, విజ్ఞాన పోటీలు నిర్వహించడంతో పాటు స్థానిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించింది. నిరాక్షరాస్యత నిర్మూలన కోసం అవగాహన ర్యాలీలు, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించి ఆకట్టుకున్నారు. 1999లో జరిగిన కార్గిల్ పోరాట సమయంలో జవానులకు స్పూర్తినివ్వడం కోసం ఐదువేలమంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించి ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు.కోనసీమ వరద బాధితులకు విరాళాలు, బట్టలు సేకరించి పంపించింది.

**సమస్యలున్న ప్రతి చోట...**

వసుంధర సంస్థ సమస్యలేవైన కార్యక్షేత్రంలో దుంకి వాటి పరిష్కా రానికి కృషి చేసింది. సుమారు 50వేల జనాభా ఉన్న యైటిక్లయిన్ విద్యార్థుల సౌకర్యం కోసం గ్రంథాలయం కావాలని తొమ్మిది సంవత్సరాల పాటు ఉద్యమించి సాధించింది. మరోవైపు కాలనీలో వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇవ్వడంతో జి.ఎం కార్యాలయం ముందు ధర్నా కూడా నిర్వహించింది. ప్రస్తుతం మోడల్ కాలనీలో భాగంగా వివేకానంద విగ్రహన్ని ఏర్పాటు చేశారు. ఇది కూడా సంస్థ కృషిలో భాగమే. పాఠశాలలకు సమీపంలో మద్యం దుకాణాలు, బార్ వ్యతిరేకంగా,బస్ షెల్టర్ వినియోగిం చాలని డిమాండ్ చేస్తూ అనేక ఆందోళనలు చేసింది.సంస్థ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ స్థాయి సాంస్కృతికోత్సవాలు నిర్వహిం చింది.సంక్రాంతి, ఉగాది పర్వదినాల సందర్భంగా ప్రముఖకవులు సదా శివుడు, జాకబ్, ఏలేశ్వరం వెంకటేష్, కనుకుంట్ల వెంకటేష్, రవీందర్ రాంప్రసాద్ వంటి వారితో కవి సమ్మేళనాలు నిర్వహించి సాహితి సేవకు శ్రీకారం చుట్టింది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 2007లో యువకులకు 5కె రన్ నిర్వహించింది. వివేకానంద జయంతిని పురస్కరించుకొని జనవరి నెలలో ప్రతి సంవత్సరం వారం రోజుల పాటు యువజన వారోత్సవాలు నిర్వహిస్తూ మహిళలకు, యువకులకు, విద్యార్థులకు, పిల్లలకు వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించడం చేస్తుంది. ముఖ్యంగా చిన్నపిల్లల కోసం వెల్ షో నిర్వహించి ప్రముఖ వైద్యుల సమక్షంలో వారికి వైద్య పరీక్షలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసింది.సింగరేణి యాజమాన్యం స్థానిక చిన్నతరహా వ్యాపారస్తులపై కక్ష సాధింపునకు పాల్పడగ వారికి మద్దతుగా నిరాహార దీక్ష, భారీ ర్యాలీలు, రాస్తారోకో నిర్వహించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేసింది.

**కార్మికులకు మద్దతు**

సింగరేణి కార్మికులకు బకాయి పడ్డ వేజ్ బోర్డు డబ్బులను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కాలనీ నుండి గోదావరిఖని సింగరేణి జిఎం కార్యాలయం వరకు మండు వేసవిలో పాదయాత్ర చేసి సంచలనం సృష్టిం చింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత కాలనీ నుండి వివిధ గ్రామాల మీదుగా సెంటినరి కాలనీ వరకు పాదయాత్ర చేసి అందరిని ఉద్యమానికి సమాయత్తం చేసింది.పర్యావరణ పరిరక్షణ ర్యాలీలు, మొక్కలు నాటడం, ఎయిడ్స్ నివారణ ర్యాలీలు,పుస్తక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు,అక్షరాస్యత, క్రీడాపోటీలు, కార్గిల్ దివాస్ కాగడాల ర్యాలీలు, సంక్రాంతి ముగ్గుల పోటీలు, ప్రముఖుల జయంతి, వర్ధంతి సభలు, సంతాప సభలు, పుస్తక వారోత్సవాలు, జాతీయ యువజన వారోత్సవాలు ఇలా ఇప్పటి వరకు వెయ్యికి పైగా కార్యక్రమాలు గతంలో, భవిష్యత్తులోనూ ఎవరు చేయలేనంతగా నిర్వహించి అందరిని ఆకట్టుకుంటున్నది. గతేడాది సింగరేణి కళోత్సవాలను నిర్వహించి కార్మికుల్లో ఉన్న కళాకారులను ప్రోత్సహించింది. అదే ఏడాది నుంచి రాష్టస్థాయి కవితల పోటీలు నిర్వహిస్తూ వారికి బహుమ తులు అందజేస్తున్నది.ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్టస్థాయిలో కవితల పోటీలను నిర్వహిస్తున్నది.ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కవితలు వస్తున్నాయి.గత నాలుగు సంవత్సరా లుగా నిర్వహించిన పోటీలకు విశేష స్పందన వచ్చింది. విజేతలకు నగదు బహుమతులు అందిస్తుంది. ఈ ఏడాది పాఠశాల స్థాయి విద్యార్థులకు కూడా పోటీలు నిర్వహించగా మంచి స్పందన వచ్చింది.ప్రతి సంవత్సరం కర్క ముత్తారెడ్డి స్మారకంగా జాతీయ స్థాయి కవితల పోటీ నిర్వహించి బహుమతులు అందజేస్తున్నది. అలాగే సంస్థ సభ్యుడు చంద్రమోహన్ స్మారకార్థం విద్యారంగం లో స్మారక అవార్డు ఇస్తున్నాం. ఈ ఏడాది నుంచి చదువు మల్లారెడ్డి స్మారక పుడమిపుత్ర అవార్డు, కోల రాజు స్మారక సుప్రీం సూపర్ డాడీ పురస్కారాలతో పాటు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి స్పూర్తి పురస్కారాలు అంద జేస్తున్నాం.కాగా ఈ ఏడాది 32 వ వార్షికోత్సవం హైదరాబాద్ రవింద్ర భారతిలో 32వ వార్షికోత్సవం నిర్వహిస్తోంది. ఇందులో అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ఘంట చక్రపాణి, అదనపు కలెక్టర్లు ఏనుగు నరసింహారెడ్డి, శ్యాంలాల్ శుక్లా, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినిమా నటులు తాగుబోతు రమేష్, రచ్చ రవి, ఇంకా పలు రంగాలవారు పాల్గొన నున్నారు.

# భవిష్యత్ భద్రత కొరకే ఇన్సూరెన్సులు

**- ఇ - శ్రమ్ కార్డు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగం**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి, జూన్ 06 :** భవిష్యత్ భద్రత కొరకే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ ఇన్సూరెన్సులు చేయించినట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉపయోగం,దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారు.వీరికి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవు.ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా గ్రాడ్యుటీ అంటేనే తెలియదు. ఇటు వంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధిక గమించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ-శ్రమ్ కార్డ్ అని అన్నారు.దీని ద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు. కేవలం ఇన్స్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు , కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చు అని, కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజేఐజేయు ప్రింట్ మీడియా సభ్యులందరికీ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంకు కృతజ్ఞతలు

**-టీ.పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల జూన్ 6 :** రాష్ట్ర కేబినెట్ నిర్ణయాల పట్ల తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు,పెన్షనర్ల డిమాండ్లపై స్పందించిన ముఖ్యమంత్రి రెవెన్యూ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు,త్రి సభ్య కమిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు,పెన్షనర్లకు 2 డి.ఏ లు ఒకటి తక్షణమే,రెండోది 6మాసాల్లో ఇవ్వనుందన్నారు.ఇదే కాకుండా ఉద్యోగుల,పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా రూ.700 కోట్లకు తక్కువ కాకుండా క్లియర్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపిందన్నారు. ఉద్యోగుల,పెన్షనర్ల హెల్త్ స్కీం కోసం ట్రస్టు ను ఏర్పాటు చేయాలనే టీ.ఈ. జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని,ఆ మేరకు మెరుగైన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించారన్నారు.ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను,తిరిగి సొంత జిల్లాలకు బదిలీలకు ఒప్పుకున్నారన్నారు.పెన్షనర్ల పెండింగ్ ప్రయోజనాలను ముందస్తుగా వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి,కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ ,నారాయణ,పబ్బా శివానందం,రాజ్ మోహన్,బి.రాజేశ్వర్,వి.ప్రభాకర్ రావు,దేవేందర్ రావు,విజయ లక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికే భూ భారతి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**




**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్, 6 :** ప్రజా సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సాతారం గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి పథకాన్ని ప్రవేశపెట్టిందని, రైతులు, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్య ఉన్న వారు సరైన భూ పత్రాలతో దరఖాస్తులు చేసుకుంటే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుగ్గిల రమేష్, డిటి శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పోషకాలకనుగుణంగా పంటలు వేసుకోవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** మట్టి పోషకాలకు అనుగుణంగా పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు రైతులకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమం శుక్రవారం బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షలు నిర్వహించడం, పంటల సస్యరక్షణ ఏ విధంగా చేపట్టా లి ,చీడపీడ నివారణ కొరకు అధిక రసాయనాలను వాడవద్దన్నారు. ఇష్టం వచ్చినట్లు రసాయనాలను పంటలలో పిచికారి చేయొద్దని వారు రైతులకు అవగాహనా కల్పించారు. శాస్త్రవేత్తలు సూచించిన విధంగా రైతులు నడుచు కోవాలని, మట్టి నమూనాల ప్రకారం ఏ ఏ పంటలు వేయాలో తెలుసుకుని వేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బుగ్గారం మండల వ్యవసాయ అధికా రిణి అక్షిత రైతులకు సూచించారు. ఏఈఓ నవీద్, చిన్నా పూర్ పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్,కారోబార్ రాజ శేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డంరమేష్, చిన్నాపూర్ రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 06 :** పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ పోలీస్ ఇంటలిజెన్స్ లో విధులు నిర్వహిస్తున్న కోయల్కర్ రమేష్, రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు, మెట్పల్లి మున్సిపల్లి లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న లిబురం భాను చందర్ కి సమాచారం తెలుపగ భాను చందర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.సామాజిక సేవలో ఎల్లప్పుడు ముందుండే భాను చందర్ ఏ సమయంలో అయిన ఎంత దూరం అయిన రక్తం అవసరం అని సమాచారం తెలపగానే వెంటనే స్పందించి ఇప్పటికి 18 సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాను చందర్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇంద్ర సేన యూత్ సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, కోయల్కర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ఒక మార్పు - అభివృద్ధికి మలుపు




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 6 :** ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. శుక్రవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని 22వ వార్డులో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వారిమింగ్ నుంచి భూమిని కాపాడేందుకు చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గమని, చిన్నచిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని తెలిపారు మన భవిష్యత్తు కాదు ముందు తరాల భవిష్యత్తు కూడా మన చేతులే ఉందని తెలిపారు. అనంతరం మహిళలకు జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సోమిడీ శివ, టీఎంసీ నరసయ్య, నిజాం, అశోక్, నరేష్, ఎస్ హెచ్ జి మెంబెర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈవిఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నట్లు, ఈవీఎం గోడౌన్ సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, బిజెపి నాయకులు సత్యనారాయణ, బిఎస్పీ నాయకులు సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడితే చర్యలు

**-ఫిట్ నెస్ లేని వాహనాలను సీజ్ చేస్తాం**
**-జగిత్యాల డీటీఓ భద్రు నాయక్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి భద్రు నాయక్ అన్నారు. శుక్రవారం డీటీఓ భద్రునాయక్ విలేకరులతో మాట్లాడుతూ మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రయివేట్ స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే గడువులోగా ప్రయివేట్ పాఠశాలల బస్సులను విధిగా ఫిట్ నెస్ చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. నేటి వరకు ఇంకా 170 బస్సులు ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఫిట్ నెస్ ఉంటేనే బస్సులను రోడ్లపై తిప్పాలని లేనట్లయితే వాటిని సిజ్ చేస్తామని డీటీ ఓ హెచ్చరించారు. 15 ఏళ్ళు దాటినా బస్సులకు ఫిట్ నెస్ నిరకరిస్తున్నామని భద్రు నాయక్ తెలిపారు.ప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరని పేర్కొన్నారు. స్కూల్ బస్సులు రుట్లలోకి వెళ్తే డ్రైవర్ కేవలం డ్రైవింగ్ మాత్రమే చేయాలనీ పేరెంట్స్ కు స్కూల్ సమాచారం బస్సు అటెండరే మాట్లాడాలని, పిల్లల విషయంలో బాధ్యత అటెండర్దేనని స్పష్టం చేశారు. డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని,వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి స్కూల్ బస్సులో ఉండాలని డీటీఓ సూచించారు. డ్రైవర్ల వయస్సు 60 ఏళ్ల లోపు ఉండి, హెవీ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పిల్లలు బస్సు ఎక్కేప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై కొరడా జూలిపిస్తామని భద్రునాయక్ హెచ్చరించారు. త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తామని డీటీఓ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 6 :** ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి రామునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంపేట్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా గ్రామసభ జరిపారు.గ్రామసభకు స్థానిక నాయకులు,యువకులు పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లక్ష్యంగా ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రామునాయక్ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రిప్రైమరీ స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్ది ప్రాథమిక తరగతులకు పంపించేలా చర్యలు తీసుకుని ప్రభుత్వా పాఠశాలల్లో అందిస్తున్న ఉత్తమ బోధన,మధ్యహ్న భోజనం,ఉచిత వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చిట్యాల స్వాహు కోరుకొండ సైనిక్ స్కూల్, నవోదయలో ప్రవేశము పొందినందుకు అభినందించి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు నాగరాజ కుమారి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టరులు గోరు మంతుల ప్రవీణ్,పల్లి శేఖర్,ఏఎపీసీ చైర్మన్ ఎల్లాల రామ,లాస్య,గాజంగి రాజమల్లయ్య,ఏలేటి ముత్తయ్య,జిల్లా విద్య సెక్టరాల్ ఆఫీసర్ మహేష్,పుల్ల శేఖర్,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబితాపూర్‌లో బడిబాట కార్యక్రమం




**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 6 :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థుల కు అందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేష చలపతి, కే శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు అభివృద్ధి జరిగి నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్,ఆత్మ చరణ్ రావు, ఎన్ రవి, ఎం అమరేశ్వరి, రాజా సాగర్, కే, గణేష్,బి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిద్దాం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :**

జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం కార్యాచరణపై చర్చించారు. నెల రోజులపాటు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమిద్దామని ప్రతినబూనారు. నూతన కమిటీల ఏర్పాటుతో సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ, ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జ్ అంబాల నరేష్ మాదిగ, పల్లె బాపు, మడిపల్లి దశరథం, కొండల రాజేందర్, కాసిపేట రాజయ్య, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, తిప్పరాపు లక్ష్మణ్, కేక్కర్ల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 6 :** అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు జెఏసి జగిత్యాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జామ మస్జిద్ వద్ద వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మీర్ ఖాజీం అలీ ముఫ్తీ నౌషాద్ అలీ, ఖాస్మిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నల్ల చట్టాన్ని విరమించుకోవాలని లేని యెడల దేశ వ్యాప్తంగా నిరసనలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేకరి,గొల్లపల్లి, జూన్ 6 :** నేషనల్ మెరిట్ కమ్స్ మీన్స్ స్కాలర్షిప్ లో గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులు కె హర్షిత్ రెడ్డి, బి లాస్య, ఎస్ రిషికలు ప్రతిభ కనబరిచి నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. వీరికి ఇంటర్ సెకండ్ ఇయర్ చదివే వరకు నెలకు వెయ్యి రూపాయల స్కాలర్షిప్ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందనుంది. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రవి, వైస్ ప్రిన్సిపాల్ జి తిరుపతి లు అభినందించారు.

## యూసుఫ్‌నగర్‌లో బడిబాట- గ్రామసభ..



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 6 :** కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామం లో గ్రామపంచాయతీ ఆవరణలో బడిబాట గ్రామసభ కార్యక్రమం విలేజ్ స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ గంగుల నరేషం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంగన్వాడీల్లోని బడీడు పిల్లలను గుర్తించి డ్రాపవుట్ ను గుర్తించి పాఠశాలలో నమోదు చేయడం ఉల్లాస్ కార్యక్రమం గురించి సవివరంగా విలేజ్ స్పెషల్ ఆఫీసర్ గంగుల నరేషం సమావేశంలో వివరించారు. ప్రతిరోజు గ్రామంలో డోర్ టు డోర్ సర్వే ద్వారా ప్రభుత్వం ఇచ్చిన బడిబాట షెడ్యూల్ ప్రకారం పాఠశాల ప్రవేశాలు ఉంటాయన్నారు. అనంతరం ప్రభుత్వం సెర్ఫ్ ద్వారా కుట్టించిన స్కూల్ యూనిఫామ్స్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సెర్ఫ్ ఏపీఓ శంకర్ అందించారు. ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువు పూర్తి చేసుకున్న విద్యార్థుల రికార్డు షీట్స్ బోనఫైడ్ సర్టిఫికెట్లను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గంగుల నరేషం కి అందించడం జరిగింది. అనంతరం గంగుల నరేషం హాజరైన అధికారులందరితో బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరె రాజం, పంచాయతీ సెక్రెటరీ పృథ్వీ, నాయకులు ముక్కెర లింబాద్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావికంటి పవన్ కుమార్, సెర్ఫ్ ఏపీఓ శంకర్, పాఠశాలల ఉపాధ్యాయులు చిప్ప భాస్కర్, గంగుల రణధీర్, చాంద్ ఖాన్, బాసరాజ గోపాల్, ఎండి రవూఫ్, మంచి కట్ల నాగరాజు, నగేష్, అంగన్వాడి ఇన్స్ట్రక్టర్స్ మంజుల, గీత, ఆశ వర్కర్లు చంద్రకళ, లయ, రాధ, వివోవోలు మాధురి, షమీనా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన నాయ్యమూర్తి సి.రత్న పద్మావతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ప్రధాన నాయ్యమూర్తి సి.రత్న పద్మావతి అన్నారు. జాతీయ న్యాయ సేవా అధికారి సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికారి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ, జగిత్యాల ఆధ్వర్యంలో జూన్ 14 శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. లోక్ అదాలత్ లో భాగంగా ముందస్తుగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించగా మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా నాయ్య సేవధికార సంస్థ కార్యదర్శి కే. వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.లావణ్య, మొదటి అదనపు తరగతి జూనియర్ సివిల్ జడ్జి కే. శ్రీనిజ ,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రఘు చందర్, హాజరయ్యారు. ఈ సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహణ కోసం చర్యలు, కేసుల ఎంపిక ప్రక్రియ, లోక్ అదాలత్ నిబంధనలపై సమగ్రంగా చర్చించారు. కేసులపై త్వరిత విచారణ జరగడం ద్వారా, ఇరుపక్షాల మధ్య పూర్వస్థితి ఏర్పడేలా చూడాలని, అవసరమైన సహకారం అందించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది కేసులు పరిష్కారానికి దారితీయబద్దాయంటూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీ. రత్న పద్మావతి కోరారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మల్లికార్జున్,రజిని, ఎజీపి ఓం ప్రకాష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి ఏ. మారుతి మరియు జిల్లా న్యాయవాదులు, అన్ని పోలీస్ స్టేషన్ల సీఐ లు,ఎస్సైలు, ఇన్సూరెన్స్ కంపెనీల న్యాయవాదులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# స్వశోధన్ ట్రస్టు సమ్మర్ క్యాంపు అమోఘం




**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 6 :** స్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ధర్మపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొలిచాల శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా విద్యావేత్త కాంత కుమారి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండి రామ్ కుమార్,సామాజిక సేవకులు డా.గొల్లపెల్లి గణేశ్,యోగ గురువు పెద్ది శివకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు అత్యుత్తమ విజ్ఞానాన్ని అందించేందుకు ఇటువంటి క్యాంపులు నిర్వహించడం చాలా గొప్ప విషయమని,అందుకు కారకులైన సంస్థ స్థాపకులు అయిన డా. కరుణాకర్ రెడ్డి సేవలు అమోఘమని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఆత్మన్యూనతకు గురి కాకుండా, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు, అత్యుత్తమ విజ్ఞానాన్ని వారికి అందించేందుకు ఇటువంటి శిబిరాలను నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు నెల రోజుల పాటు యోగ, కంప్యూటర్, సంగీతం, చిత్ర లేఖనం, భగవద్గీత, ఆరోగ్యం, ఆర్థికశాస్త్రము మొదలగు అంశాలపై దేశ విదేశాలలోని నిపుణులు టీవి మాధ్యమం ద్వారా శిక్షణ ఇచ్చారు. దీనిలో భాగంగా నెల రోజుల పాటు విద్యార్థులు నేర్చుకున్న అంశాలు ప్రదర్శించడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ లు వేదాంతం భార్గవ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ పర్యావరణహిత గని పురస్కారం అందుకున్న ఓసిపి-1



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ 6 :** 2024-25 సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-1 ఉపరితల గని సింగరేణి సంస్థలో ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారానికి ఎంపికైంది. ఇట్టి పురస్కారాన్ని గురువారం కొత్తగూడెం లోని కార్పోరేట్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవవేడుకలలో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్ అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గని తరపున ఓసిపి-1 పర్యావరణ అధికారి కె.కిషన్ అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజ శేఖర్, ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, కె.కిషన్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఒసిపి-1 ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ముందు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎ ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్యనారాయణ, మేనేజర్ రమేష్, అధికారి కోల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఎల్ఎండి నూతన ఎస్ఐగా శ్రీకాంత్‌గౌడ్..



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 06 :**

ఎల్ఎండి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కదిరి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జుదాం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు, అలాగే బక్రీద్ పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వివేక్ కరీంనగర్ విఆర్ ఆఫీస్ కి బదిలీపై వెళ్లరు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన మహమ్మద్ ఆరిఫ్ శుక్రవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ ఏఎస్ఐగా పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 6 :** అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు జెఎసి జగిత్యాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం హామీదియా మస్జిద్ వద్ద వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా షేక్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నల్ల చట్టాన్ని విరమించుకోవాలని లేని యెడల దేశ వ్యాప్తంగా నిరసనలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందితునికి 20ఏళ్ల జైలు శిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 6 :** జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనర్ బాలికను నిందితుడు సామల్ల అరవింద్ అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసు అధికారులు ఆధారాలు సమర్పించగా పి.పి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ శుక్రవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 3900 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ మల్లేశం, సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.కృష్ణకుమార్, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## హనుమాన్ ఆలయ పునః నిర్మాణ కార్యక్రమం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 6 :** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం పునఃనిర్మాణ 2 వ రోజు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శివలింగం, నంది, వినాయకుడు,నవగ్రహాలు స్వామివార్ల విగ్రహాల ప్రతిష్టించారు. అనంతరం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, అన్ని కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు పిల్లల పిల్లలకు ప్రగతి మెట్లు

**చురకలు ప్రతినిధి కమాన్ జూన్ 6 :** ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లల్లో శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక, ఉద్వేగ, సామాజిక వికాసం కలుగుతుందని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పెద్దపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలశాలకు చెందిన ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూలసాల, అంకంపల్లి గ్రామాలలో ఇల్లిల్లు తిరిగారు. మూలసాలలో ఉపాధి హామీ పని జరుగుతున్న ఎస్సారెస్పీ కెనాల్ ప్రాంతానికి ఉపాధ్యాయులు వెళ్లి కూలీలలో ప్రభుత్వ విద్య పట్ల భరోసా కల్పించారు. అలాగే సమీప గ్రామమైన



అంకంపల్లిలో ఇల్లిల్లు ప్రచారాన్ని చేపట్టారు. ఉన్నత విద్యార్హతలు కలిగి, సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన వల్లనే పిల్లల్లో సర్వాంగీన వికాసం జరుగుతుందని తెలిపారు. దశాబ్దాల బోధనా వృత్తి అనుభవం గల ఉపాధ్యాయుల సేవలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, సమదుస్తులు, మధ్యాహ్న భోజనం సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హై జావీద్, ఉపాధ్యాయులు దెబ్బెట రాములు, కూకట్ల తిరుపతి, లోకె సదానందం, అంకతి సంజీవ్, సాధుల వెంకటేశ్వర్లు, బాదం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బడుల మూలంగానే పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని వివరించారు.

# భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 06 :**

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి పధిర గ్రామాలలో నిర్వహించిన భూభారతి కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టంలో రైతులకు ఉన్న ఎన్నో ఇబ్బందులను తీర్చడం జరుగుతుందన్నారు పేరు తప్పు పడ్డా ఒకరి భూమి మరోకరి పైన ఉన్న మార్పు చేసుకోవచ్చన్నారు గత పది సంవత్సరాల నుండి రైతులు ధరణి చట్టం మూలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు రైతుల కష్టాలను తీర్చడానికే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు గ్రామాల వారీగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు గంట బుచ్చాగౌడ్ మండే శ్రీనివాస్ లక్ష్మారెడ్డి మూర్తి వెంకటేష్ కంచర్ల రాజు ఎల్లయ్య భూమి రెడ్డి. దేవేందర్ యాదవ్, బాబు, లచ్చిరెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

**-రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిది**

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 06 :** ప్రభుత్వ పాఠశాలల్లో మన పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీనియర్ సిటిజన్ , ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు శుక్రవారం మీడియా ముందు తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇందుకు ఆహ్లాద కరమైన ప్రశాంత వాతావరణం, అధునాతన



మౌలిక వసతుల కల్పించి అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లను ప్రభుత్వం నియమించి ప్రత్యేక శ్రద్ధతో రోజూ మానిటరింగ్ చేస్తూ గతంలో లాగా విద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులచే విద్యాబోధన గురించి పరిశీలించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ముందుకు వస్తున్న ప్రజలు ప్రభుత్వ బడులు, కళాశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్ళల్లో, కళాశాలల్లో తమ పిల్లలను చేర్పించి కాపాడుకోలేక పోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు అడ్మిషన్లు లేక మూత పడే ప్రమాదం ఏర్పడుతుందని ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యాదికారులు కూడా విద్యా బోధనలో సులువైన మంచి ప్రమాణాలు పాటించే విధంగా పిల్లల దృష్టంతా చదువు పైనే ఉండే విధంగా శ్రద్ధ వహించాలని, స్కూళ్ళలో, కాలేజీలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థులకు వారి బోధన సులభతరంగా ఉత్తమంగా ఉండాలని, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఇతరులకు మార్గ దర్శకంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రైవేట్ పాఠశాలల బస్సులు కట్టడి చేయాలని ఇందుకు గ్రామ పెద్దలు కృషి చేయాలని రామారావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య తగ్గి పాఠశాలలు మూతపడుతున్నాయని ఇది ఆందోళన కలిగించే విషయమని, తక్షణమే సమిష్టిగా అధికారులు, ఉపాధ్యాయులు , మనమందరం దృష్టి పెడితేనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మనుగడ ఉంటుందని ఇది మన బాధ్యత అని పోలాడి రామారావు అన్నారు .

## డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం



**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ జూన్ 6 :** వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు...బసంతనగర్ స్కూలు విద్యార్థి దశ నుండి సేవా భావం కలిగి ఉండి.. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండే ఎవరికి ఏ ఆపద వచ్చినా హాస్పిటల్ వెళ్లిన. సహాయం చేస్తూ రక్తదానం చేస్తూ.. పోలీసు ఉద్యోగంలో చేరినప్పటి నుండి వృక్షమిత్ర అవార్డు తీసుకుని. 69 సార్లు రక్త దానం చేసి. చాలా మందితో రక్తదానం చేయించి.. మెడికల్ క్యాంపులు నిర్వహించి.. పేద విద్యార్థులకు ఫీజులు కట్టి చదివిస్తూ.. ఇప్పటికీ తన వంతుగా ఆపదలో ఉన్నవారికి బుక్స్ కు ఫీజులకు ఇప్పటికీ చెల్లిస్తూ... యోగ వాలంటీర్ గా... జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అధ్యక్షునిగా చాలా ప్రాంతాలలో కలియతిరిగి మోటివేషన్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు మోటివేషన్.. ప్రత్యేక బహుమతుల అందించి.. వేసవికాలంలో చలివేంద్రాలు.. తన ఉద్యోగం చేస్తున్నప్పటి నుంచి గత మూడు దశాబ్దాలుగా తన సంపాదించే దాంట్లో 15% సేవా కార్యక్రమాలకువినియోగిస్తున్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో విద్యనభ్యసించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :** ప్రతి విద్యార్థి ఒక ప్రణాళికతో విద్యను అభ్యసించాలని కమాన్ పూర్ ఎస్సై జక్కుల రవళి అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండలం జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసంచి ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన వైద్య శ్రీ వరుణ్ ( 572) పెనుగొండ ఆర్థిక (562) కొయ్యడ అక్షిత ( 554) గుమ్మం హర్షవర్ధన్ (553) మరియు తాళ్ల ఆదిత్య ( 520) మార్కులు సాధించగా వారికి శుక్రవారం ఎస్ఐ జక్కుల రవళి చేతుల మీదుగా ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ప్రణాళిక పదంగా విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రానున్న రోజుల్లో మంచి ఉద్యోగాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, మాజీ ఎంపీటీసీ సేవ శంకర్, మాజీ ఉపసర్పంచ్ పోల్ దాసరి సాయికుమార్, ఆదర్శ నగర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పుష్పలత కారోబార్ బర్ల భూమయ్య తోపాటు నాయకులు బర్ల రమేష్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక చెరువు తూము మరమ్మతులు వెంటనే చేపట్టాలి



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 06 :** వీణవంక పెద్ద చెరువు పై ఆధారపడి సుమారు 300 మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా చెరువు యొక్క తూము సరిగ్గా పనిచేయకపోవడంతో నీరు వృధాగా పోవడం వలన చేపలు చనిపోతున్నాయని వాపోయారు. దీనివలన మత్స్యకారుల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుంది. అందువలన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూము మరమ్మత్తులు చేయాలని తాహశీల్దార్ రజత కు వినతిపత్రం అందజేసిన వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మోటం. వెంకటేష్ సెక్రెటరీ రాయిశెట్టి కుమారస్వామి డైరెక్టర్ చుక్కల రవీందర్ సభ్యులు రాయిశెట్టి వెంకటేష్ గట్టు రామయ్య రాయిశెట్టి రమేష్ చొప్పరి సునీల్ నాయిని. మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి

**-ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి**
**-తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**
**-పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు**
**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 6 :** బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందుర్తి రెవెన్యూ సదస్సులో రికార్డ్ స్థాయిలో దరఖాస్తులు

**-రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్**



**చురకలు విలేఖరి చిగురుమామిడి జూన్ 6 :** మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో రెండవ రోజు శుక్రవారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఒక్కరోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రావడం జరిగింది. తహసిల్దార్ ముద్దసాని రమేష్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని, భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు. ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్, గునుకులపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఎక్కువ ఉండడంతో రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులు రెండవ రోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రెండు రోజులు మొత్తం కలిపి 777 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ రమేష్ వివరించారు. ఈ ఇందుర్తి రెవెన్యూ గ్రామంలో రెండు రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐ, తారా దేవి, రెవిన్యూ ఉద్యోగులు అనిల్ ప్రవీణ్ సతీష్ శ్వేత అనిత లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐ కన్నం మధు జన్మదిన వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం ఫిట్ ఇండియా నాయకులు ముల్మూరి శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఏఆర్ సీఐ కన్నం మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం వీరు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం స్పోర్ట్స్ ఆఫ్ తెలంగాణ స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఫిట్ ఇండియా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఫౌండర్ ఆరెల్లి మల్లేష్, ముల్మూరి ప్రవీణ్, ముల్మూరి రఘు, బాలసాని నాగరాజు గౌడ్, ఎండి అన్వర్, ఎండి సయ్యద్, ఎండి గౌస్ పాష, బొంకురి అఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా పశువులకు ఆరోగ్య పరీక్షలు, వెరిఫికేషన్ సర్టిఫికెట్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 6 :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈరోజు బొమ్మకల్ ప్రాంతంలోని రజ్వీ చమాన్, విజయనగర్ కాలనీలలో ఉన్న పశు వధశాలలకు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్లను తీసుకొని వెళ్లి, సుమారు 100 పశువులను ఆరోగ్య పరీక్షలు చేయించారు. పరీక్షల అనంతరం, పశువుల ఆరోగ్యం, వయస్సు, మరియు ఇతర ఆరోగ్య పరిస్థితులను బట్టి వధకు అనుమతి ఉన్న వాటికి సంబంధించిన యజమానులకు వెరిఫికేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా, ముస్లిం మత పెద్దలతో పశువధలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనల గురించి క్లుప్తంగా వివరించారు. పశువులను వధించాలంటే తప్పనిసరిగా పశువధశాలల్లోనే వధించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు, పోలీస్ సిబ్బంది, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ పక్షాన పాల్గొన్న వారందరికీ ముందుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.




## దరఖాస్తులు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 6 :** తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో 10, ఎంపీసీ విభాగంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత అయిన బాలికలు ఈనెల 16 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 9652267502 సంప్రదించగలరని ఆమె పేర్కొన్నారు.

## అమరజీవి నాగరాజు త్యాగం మరువలేనిది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 6 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మంథని పట్టణానికి చెందిన అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ పేర్కొన్నారు. శుక్రవారం నాగరాజు 12వ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని వివిధ హోదాల్లో ఉన్న వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నాగరాజుకు ఘనంగా నివాళులు అర్పించారు